బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు ప్రియా గుప్తా కుటుంబ సభ్యులు. – అబిడ్స్, ఏప్రిల్ 27



మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతల అశోక్ ముదిరాజ్ – మెహిదీపట్నం

ఖైరతాబాద్ బీఆర్ఎస్ సమన్వయకర్తగా ఎంఎన్

ముషీరాబాద్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గం సమన్వయకర్తగా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఎంఎన్ శ్రీనివాస్ రావు నియమితులయ్యారు. సికింద్రాబాద్ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమన్వయకర్తలను నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్యకర్తలను సమన్వయ పరిచి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.

సనత్‌నగర్ ఎన్నికల ఇన్‌చార్జిగా బి.వెంకటరెడ్డి

అంబర్‌పేట, ఏప్రిల్ 27 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జులను నియమించింది. ఇందులో భాగంగా అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు బి. వెంకటరెడ్డిని సనత్‌నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో సనత్‌నగర్ ఇన్‌చార్జిగా నియమించినందుకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్ కళాశాల టీంకు బంగారు పథకం

ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ టగ్ ఆఫ్ వార్ మెన్ టోర్నమెంట్‌లో బంగారు పథకాన్ని కైవసం చేసుకున్న బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల టీం – చిక్కడపల్లి, ఏప్రిల్ 27

ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్/చిక్కడపల్లి/కవాడిగూడ, ఏప్రిల్ 27: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం కవాడిగూడలోని బెగ్ జోన్ బేకరీ వద్ద కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయికృష్ణ, ముషీరాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జెండాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, బీఆర్ఎస్ ముషీరాబాద్ అధ్యక్షుడు కొండా శ్రీధర్‌రెడ్డి, మీడియా సెల్ ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, రాజాదీన్‌దయాల్ రెడ్డి, కవాడిగూడ డివిజన్ నాయకులు వల్లాల రవి యాదవ్ పాల్గొన్నారు.

– గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మనరేశ్, ముఠా నరేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్, పున్న సత్యనారాయణ, రవి శంకర్‌గుప్తా, కిరణ్, దేవయ్య, ఎస్టీ ప్రేమ్, సంతోష్,, జీవైగిరి, బన్నీ, వెంకటేశ్, స్వరూప, మాచర్ల పద్మజ, శివ, గణేశ్ పాల్గొన్నారు.

– ముషీరాబాద్ చౌరస్తా, రాంనగర్ ఈ సేవా వద్ద ఎమ్మెల్యే ముఠా గోపాల్ బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ, డివిజన్‌ల అధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాయకులు టి.సోమసుందర్, ఆకుల అరుణ్, సయ్యద్ అస్లాం, మాధవ్, దీన్‌దయాళ్‌రెడ్డి, శివముదిరాజ్, సత్యనారాయణ, శివానంద్, రాజు, గురుదీప్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ ఈ సేవా వద్ద బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడలోని బెగ్ జోన్ బేకరి వద్ద వల్లాల శ్యామ్ యాదవ్, ఎన్‌డీ సాయికృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

గోడేఖి ఖబర్‌లో తెలంగాణ విగ్రహం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు – అబిడ్స్

కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, తదితరులు – అంబర్‌పేట

మెహిదీపట్నంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు – మెహిదీపట్నం

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

నాంపల్లి నియోజకవర్గం అహ్మద్‌నగర్ డివిజన్‌లో రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీ, అభ్యర్థి పద్మారావు, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, నియోజకవర్గం ఇన్‌ఛార్జి నీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్

మెహిదీపట్నం ఏప్రిల్ 27 : కాంగ్రెస్ ప్రభుత్వం మోసకారి ప్రభుత్వం అని, ఆరు గ్యారంటీలని చెప్పి ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేకపోయిందని తెలంగాణ రాష్ట్ర మాజీ హోం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. శనివారం సాయంత్రం నాంపల్లి నియోజకవర్గం అహ్మద్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి పద్మారావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు. బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా సికింద్రాబాద్‌కు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. పద్మారావు మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం పనిచేసే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు,నియోజకవర్గం ఇన్‌ఛార్జి నీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్, తీగుళ్ల రమేశ్‌గౌ , నాయకులు సంజయ్, బాసిత్, అబ్దుల్ కలీం, మమత శ్రీశైలం గౌడ్, అనంతరాములు గౌడ్, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం

చిక్కడపల్లి, ఏప్రిల్ 27 : సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా గాంధీనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాకేశ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డివిజన్‌లోని సబర్మతి నగర్ తదితర బస్తీలల్లో ప్రచారం చేశారు. నాయకులు ముఠా నరేశ్, శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, గడ్డమీది శ్రీనివాస్, రవిశంకర్ గుప్తా, హన్మంతు,నవీన్,కిరణ్, దేవయ్య, శ్రీధర్‌రెడ్డి,సుధాకర్, గణేశ్, స్తానిక బస్తీ నాయకులు గౌస్, జీవై గిరి, టి.యాదగిరి, యాసీన్, రాంమూర్తి, చందు, కిషన్, నాసీర్ పాల్గొన్నారు.

బూత్‌లెవల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాచిగూడ, ఏప్రిల్ 27: అభివృద్ధే ధ్యేయంగా ప్రజల కోసం కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తల బూత్‌లెవల్ సమావేశం శనివారం లింగంపల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, అందుకు కేసీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, అనునిత్యం కేసీఆర్ వెంట ఉంటూ, పేదల కోసం పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపునకు సైనికుల్లాగా శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, రవీందర్‌యాదవ్, కె.సదానంద్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బి.కృష్ణాగౌడ్, బబ్లూసింగ్, అంటోని, రాజేశ్, పట్లూరి సతీశ్, శ్రీకాంత్‌ముదిరాజ్, మహేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీ కష్టాలకు తోడుగా ఉంటా.. గడ్డం శ్రీనివాస్‌యాదవ్

గోషామహల్‌లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్, ఏప్రిల్ 27 : హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దిన బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని మాల మైసమ్మ గుడి, ఆర్య సమాజ్, సెవెన్ టెంపుల్, హనుమాన్ బడా, చాక్నవాడి, రజాక్‌పురా, సీతారాంపేట్, మంగళ్‌హాట్, గోడేఖి ఖబర్ తదితర ప్రాంతాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్తూ సమస్యలను తెలుసుకుంటూ మీ కష్టాలకు తోడుగా ఉంటా అంటూ ఓటును అభ్యర్థించారు. నిరంతరం అభివృద్ధికి పాటుపడిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కురుమల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



కురుమల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు తూముకుంట అరుణ్‌కుమార్

అబిడ్స్,ఏప్రిల్ 27 : ఈ నెల 29న కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కురుమల ఆత్మీయ సమ్మే ళనానికి హాజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కురుమ సంఘం నాయకులు ఆహ్వానించా రు.ఈ మేరకు శనివారం సీఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన కురుమ నాయకులు గొంగడి, కురుమ రుమాలుతో సత్కరించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు తూము కుంట అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 29న గాంధీభవన్‌లో నిర్వహిస్తున్న కురుమల ఆత్మీయ సమ్మేళనం, హైదరాబాద్ రాష్ట్ర మొదటి కాంగ్రెస్ అధ్యక్షుడు, గాంధీభవన్ స్థాపకులు కొల్లూరు మల్లప్ప చిత్రపటం ఆవిష్కరణకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, రాష్ట్ర సంఘం కార్యదర్శి గొరిగె మల్లేశ్, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు మంత్రి సుభాష్, కొంగల పాండు, రవీంద్రనాథ్, పన్నాడి రమేశ్, గొరిగె జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

కాచిగూడ,ఏప్రిల్ 27: రైలు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ మక్సూద్ కథనం ప్రకారం.. ఉప్పుగూడకు చెందిన శంకరయ్య భార్య ఎ.సుశీల(69) ఉప్పుగూడ–ఫలక్‌నుమా రైల్వేస్టేషన్‌ల మధ్య కందిగల్ గేట్ సమీపంలో శనివారం పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పంచకావ్యాల పుస్తకాలు ఆవిష్కరణ

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 27 : పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నవసాహితీ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ పాలుట్ల భారతి రచించిన పంచకావ్యాల ఆవిష్కరణ సభ శనివారం సాయంత్రం జరిగింది. యుద్ధరంగనాథీయం, తాలాంకనందినీపరిణయ తారాహము, వ్యాసలతికాభిరామం, స్నిగ్ధారామం, తాలాంకనందనీ పరిణయము సమగ్రపరిశీలన గ్రంథాలను ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గాప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టి. కిషన్‌రావు అధ్యక్షత వహించారు.

గోపాల్‌రెడ్డిని అభినందించిన కేంద్రమంత్రి

కాచిగూడ, ఏప్రిల్ 27: కేంద్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. కరాటే మాస్టర్ డాక్టర్ జీఎస్. గోపాల్‌రెడ్డి 20 సెకండ్లలో 24 నాపరాళ్లను పగలగొట్టి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాధించిన సందర్భంగా శనివారం గోపాల్‌రెడ్డిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. కార్పొరేటర్ ఉమాయాదవ్, కన్నె రమేశ్‌యాదవ్, సుభాష్‌పటేల్, నందకిశోర్‌యాదవ్, కరాటే మాస్టర్ అమృతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

ముషీరాబాద్/అంబర్‌పేట, ఏప్రిల్ 27: శ్రీ శృంగేరి శకరమఠం, ఆకాంక్ష టారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి శంకరమఠం ఆవరణలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. బెంగుళూరుకు చెందిన కళాకారిణి కీర్తన, శాన్వీ, తేజస్విని, వాన్య, పార్వతి తదితరులు నృత్యాభినంతో ఆకట్టుకున్నారు. రచయిత గుండు వల్లీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని నృత్యకారులను సత్కరించగా మఠం ప్రధానాధికారి కృష్ణారావు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

ముషీరాబాద్, ఏప్రిల్ 27: ఘంటసాల సర్వామృత ధార పేరిట శనివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన సంగీత విభావరి పలువురినీ విశేషంగా అలరించింది. స్వర సామ్రాట్ టి.శరత్‌చంద్ర సంగీత సారథ్యంలో సుప్రీంకోర్టు న్యాయవాది వరప్రసాద్ ఘంటసాల పాటలు, పద్యాలను అలపించి రంజింప చేశారు. అనంతరం గాయని శివరమ్య ధరణికి అభినవ గాయ కళా సరస్వతి బిరుదు ప్రదానం చేసి సత్కరించారు.

మత మార్పిడికి యత్నం.. వ్యక్తుల అరెస్ట్

కవాడిగూడ, ఏప్రిల్ 27: వేసవి శిబిరాలను ఆసరగా తీసుకొని చిన్నారులతో అన్యమత ప్రార్థనలు చేయిస్తూ మత మార్పిడికి పాల్పడుతున్న ఇద్దరి వ్యక్తులను దోమలగూడ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ ఘటన శనివారం దోమలగూడ పీఎస్ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమామైదాన్‌లో నివాసం ఉండే రవి, రాజుల పిల్లలు హిమాయత్‌నగర్‌లోని సెయింట్ ఆంథోని స్కూల్‌లో చదువుతున్నారు. పూల్‌బాగ్‌కు చెందిన డి. రమేశ్, జగ్గయ్యపేటకు చెందిన కావేటి ప్రసాద్ హిమాయత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. అయితే వేసవి శిబిరాల నిమిత్తం సెయింట్ ఆంథోని స్కూల్‌లో చదివే పిల్లలతో పాటు భీమామైదాన్ బస్తీలో నివాసముంటున్న మరికొంత మంది పిల్లలకు ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. అయితే చిన్నారులు తమతో అన్యమత ప్రార్థనలు చేయిస్తున్నారని తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం 7 గంటలకు ఆటోలో చిన్నారులను తీసుకెళ్తున్న డి. రమేశ్, కావేటి ప్రసాద్‌లను భీమా మైదాన్ బస్తీవాసులు, స్థానికులు రవి, రాజులు అడ్డగించి రమేశ్, కావేటి ప్రసాద్‌లను తమ పిల్లలతో ఓ మతానికి చెందిన ప్రార్థనలు ఎందుకు చేయిస్తున్నారని ప్రశ్నించారు. చిన్నారులు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రమేశ్, ప్రసాద్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వేర్వేరు రైల్వే ఘటనల్లో ఇద్దరు మృతి

కాచిగూడ,ఏప్రిల్ 27: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(50)శనివారం బుద్వేల్–ఉందానగర్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్క, తెలుపు రంగు ప్యాంట్ ధరించి. ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. వ్యక్తి వివరాలకు 9948695948లో సంప్రదించాలని కోరారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి..

అనారోగ్యంతో రైల్లో ఉన్న భిక్షాటకురాలు దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఆగిఉన్న 17625 నంబర్ రైల్లో గుర్తుతెలియని మహిళ తీవ్ర అనారోగ్యంతో పడిఉంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఆ మహిళను చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మహిళ వివరాల కోసం 9948695948లో సంప్రదించాలని కోరారు.

స్వామి వికానందనగర్ ఇండ్ల శిథిలాలు తొలగింపు

అడ్డుకున్న బాధితులు.. అదుపులోకి తీసుకున్న పోలీసులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 27: గాంధీనగర్ డివిజన్‌లోని స్వామివివేకానందనగర్ బస్తీలో అధికారులు ఇండ్లు కూల్చడంతో బాధితులు దీక్ష చేపట్టారు. కాగా, 87 రోజులుగా కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని శనివారం తొలగించారు. స్వామి వివేకాందనగర్ బస్తీలో రోడ్డును అక్రమించుకుని ఇండ్లు నిర్మించారని కోర్టు ఆర్డర్ ఉందని పేర్కొంటూ 87 రోజుల కిందట రెవెన్యూ, జీహెచ్ఎంసీ పోలీసులు సహకారంతో 23 ఇండ్లను కూల్చివేశారు. అప్పటి నుంచి తమకు ప్రత్యామ్నాయం చూపించాలని, కూల్చినచోటే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులకు సంఘీభావం ప్రకటించారు. స్థానిక గాంధీనగర్ కార్పొరేటర్ ఏ పావనివినయ్‌కుమార్, దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు పి.శంకర్‌తో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు కూడా బాధితులకు మద్దతు తెలిపారు. కాగా, శనివారం ఉదయం బస్తీకి చేరుకున్న జీహెచ్ఎంసీ సిబ్బంది పోలీసులు సహకారంతో శిథిలాలను పూర్తిగా తొలగించారు. దీక్షా శిబిరాన్ని పూర్తిగా నేలమట్టం చేశారు. అడ్డుకున్న బాధితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 27: నగర చరిత్ర, వారసత్వంపై ఎన్నో ఏళ్లుగా కృషి చేసి భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్నామని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సహకారంతో ఐకోమోస్ ఇండియా ఆధ్వర్యంలో మూసీ రివర్ అండ్ హెరిటేజ్ ఇంటర్ ఫేస్ వాక్‌ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐకోమోస్ ప్రతినిధి జీఎస్‌వీ సూర్యనారాయణ మూర్తి, లక్ష్మీనారాయణ, గణేశ్, డాక్టర్ వసంత శోభ, ఇందిరా కొల్లి, ప్రొఫెసర్ ప్రగతి, బింధు భార్గవి, ఖైజర్, రఘు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 27 : స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. పద్మజ తెలిపారు. ఈ మేరకు శనివారం జియాగూడ శివబాగ్‌నగర్‌లోని సమర్థ కామధేను గోశాల ఆవరణలో జనహిత సేవా ట్రస్ట్, గోశాల సంయుక్తాధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు ప్రభు దత్తమహారాజ్, జనహిత సేవా ట్రస్టీలు నరేందర్, కె. వసుమతి, బోయిని సుదర్శన్, లక్ష్మీనారాయణ, టి. బాలరాజుగుప్తా పాల్గొన్నారు.

డిజిటల్ క్లాసులు ప్రారంభం

గోల్నాక, ఏప్రిల్ 27 : అంబర్‌పేట డివిజన్ గాంధీ హైస్కూల్లో శాటిలైట్ డిజిటల్ క్లాసులను లాంచనంగా ప్రారంభించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లెర్న్ అండ్ ఇన్‌స్పైర్ చైర్మన్ కల్యాణ్‌కుమార్, స్కూల్ ప్రెసిడెంట్ బి.మోహన్ సింగ్, కరస్పాండెంట్ లతామోహన్, డిజిటల్ స్టూడెంట్స్ సంస్థ ఎండీ సోమశేఖర్‌తో పాటు శ్రీనివాస్, అచ్చయ్యగౌడ్ హాజరై డిజిటల్ క్లాసులను ప్రారంభించారు.

డీసీఎం దొంగ అరెస్ట్

సిటీబ్యూరో, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): పార్క్ చేసి ఉన్న డీసీఎం వాహనాన్ని దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న ఒక వ్యక్తిని స్పెషల్ జోన్ క్రైమ్, సీసీఎస్ పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.10లక్షల విలువ చేసే డీసీఎంను